# హరి హరీ పదాలు

కొన్ని వారాల క్రితం ఆముదాలవలస స్నేహితుడు కోట్ని గోపాలకృష్ణతో మాట్లాడుతూండగా "హరి హరీ నారాయణ" అన్న ప్రస్తావన వచ్చి అసలు ఈ పదానికి అర్థం ఏమిటి, ఆ విశేషం ఏమిటి అని వెతుకుతూండగా, చాలా విలువయిన సమాచారం లభించింది.చాలా కాలమునుంచి మన ఉత్తర ఆంధ్ర దేశంలో ప్రచారంలో ఉన్న ఈ హరి హరీ పదాల గురించి, ఈ క్రింది విధంగా తెలిసింది.

ఈ పదాలు ఉత్తరాంధ్రదేశంలో చాలా ప్రచారంలో ఉన్నాయి అని, ఈ పదాలతో రామాయణంలో పాతాళ హోమం, భారతంలోని నలచరిత్ర, శశిరేఖాపరిణయం, విరాట పర్వం, ఉత్తర గోగ్రహణం, గంగా వివాహం, సారంగధర చరిత్ర మొదలయిన కథలని సుద్దుల రూపంలో చెపుతారు అని తెలిసింది.

ఈ పదాల నడక మొదటి నుంచి చివర వరకు ఒకే రకంగా నడుస్తాయి అని, "హరి హరీ నారాయణా - ఆది నారాయణా - కరుణించి మమ్మేలు కమలలోచనుడా!" అనే పల్లవితో ఉంటాయి అట.. మధ్య మధ్యలో కథ చెప్పేవారు కథా గమనాన్ని అనుసరించి , కథని వివరిస్తూ సన్నివేశాలను బట్టి కీర్తనలు కూడా పడుతూ ఉంటారు. వంతదారులు "ఆ( ...." అంటూ శృతిని సాగదీసి, కథ చెప్పేవారి గళంతో జత కలుపుతూ , కథా గమనాన్ని మరింత రసవత్తరంగా చేస్తారు అట.

ఈ పదాల గురించి, వీటి విశేషాల గూర్చి మీకు ఇతర వివరాలు తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**Keywords: hari harl padAlu, yaksha gAnam, suddulu, klrtanalu, pAtALa hOmam, bhAratamlOni nalacaritra, SaSirEkhApariNayam, virATa parvam, uttara gOgrahaNam, gangA vivAham, sArangadhara charitra**



PDF created with pdfFactory trial version www.pdffactory.com